పెన్ పవర్
9 YEAR ANNIVERSARY
ఉభయ గోదావరి
కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు



# పేదవాడి సేవలో సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు

## గడప వద్దనే పింఛన్ పంపిణీ: రాష్ట్ర మంత్రి నిమ్మల

### పేదవాడికి పింఛన్ ప్రవేశపెట్టిందే టిడిపి ప్రభుత్వం అన్న ఎన్టీఆర్

### జిల్లాలో 2,31,075 మంది పింఛన్ లబ్ధిదారులకు రూ.96.95 కోట్లు సొమ్ము అందజేత



**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు -31:** పేదవాడి సేవలు సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరేనని సమాజంలో నిరాధారణకు గురైన పేదలను ఆదుకునేందుకు వారి గడప వద్దకు వెళ్లి పింఛన్ పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పెనుమదంలో శనివారం ఇంటింటికి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు అధికారులతో కలిసి పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. 1983 లో ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు ఉద్యోగులకు మాత్రమే పేదలకు కూడా పింఛన్ అందించాలని రూ.35 అందించిన ఘనత నాటి ఎన్టీఆర్ అయితే గఫలుగా పింఛన్ సొమ్మును పెంచుకుంటూ ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో వృద్ధాప్య పింఛన్.3 వేలును రూ.4 వేలుకు, దివ్యాంగుల పింఛన్ ను రూ.3 వేలును రూ.6 వేలు (రెట్టింపు) , అన్ని విభాగాల్లోనూ గణనీయంగా పింఛన్ సొమ్మును పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుంది అన్నారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తుంటే వాళ్ళ కళ్ళల్లో అంతులేని ఆనందాన్ని చూశానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుణ్యమా అంటూ పెంచిన పింఛన్ సొమ్ముతో సంతోషంగా జీవనం సాగిస్తున్నామని ప్రశంసిస్తుంటే తారీకు మంత్రిగా ఆత్మసంతృప్తి పొందుతున్నానని అన్నారు.

ముఖ్యమంత్రి పదవికి 30 వసంతాలు..

నేటికీ (సెప్టెంబర్ 1) నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవికి 30 వసంతాలు అవుతున్న సందర్భంలో. పేదల ఆశాజ్యోతిగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించిన ప్రజల పక్షపాతి చంద్రబాబు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ స్వచ్ఛందంగా దివ్యాంగుడే ప్రత్యుపకారంగా కేక్ కటింగ్ చేయడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. 9సార్లు శాసనసభ్యుడిగా నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా రికార్డులు సొంతం చేసుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుంది అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రజలే స్వచ్ఛందంగా ఆయనకు కృతజ్ఞతలు తెలపడం ప్రజా ప్రభుత్వానికి తార్కాణం అన్నారు. కార్యక్రమంలో సర్పంచి తానేటి బాబురావు, ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, టిడిపి గ్రామ అధ్యక్షుడు కదలి ఆంజనేయులు, పాలకొల్లు నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యుడు దేవరపు దొరబాబు, పార్టీ గ్రామ కార్యదర్శి నూటికి శ్యాంబాబు, బూత్ కన్వీనర్లు బోసు పాముల నాగరాజు, తంగెళ సత్యనారాయణ, గెద్దాడ రాంబాబు, జక్కం శెట్టి రాజు, పాలా నాగలక్ష్మి, దేవరపు పద్మ, దొంగ లావణ్య, బోనం వరలక్ష్మి, బంది నరసింహారావు, తహశీల్దారు యస్.యం. ఫాజిల్, యంపిడివో డి.సుహాసిని, రెవిన్యూ ఇన్ స్పెక్టరు కె. రాంబాబు, బిజెపి,జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.:

## పేదలకు ప్రభుత్వం అండగా ఉండాలనే ముందుగా పింఛన్ పంపిణీ- కలెక్టర్ నాగరాణి

### లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పింఛన్ సొమ్ము అందించడం ఆత్మసంతృప్తిని కలిగించింది



**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు - 31:** పేదలకు ప్రభుత్వం అండగా ఉండాలని ఉద్దేశంతోనే ఒకరోజు ముందుగా పింఛన్ సొమ్ము పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.కాళ్ల మండలం పెద్ద అమిరం ఎస్సీ కాలనీలో శనివారం ఉదయం కలెక్టర్ నాగరాణి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో హాజరై ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. దివ్యాంగులైన చిట్టూరి పుష్పావతి, అనుపోజు రాంబాబులకు రూ.6 వేలు చొప్పున, వితంతువులైన దీపాటి శాంతకుమారి, ఆదితల మార్తమ్మ, గోడి మరియమ్మలకు రూ.4 వేలు చొప్పున, కరిపల్లి వెంకటేశ్వరరావు, దీపాటి అభిమన్యుడులకు వృద్ధాప్య పింఛన్లు రూ.4 వేలు చొప్పున కలెక్టర్ అందజేశారు. వృద్ధాప్యంతో మంచం దిగలేని పరిస్థితిలో గుడిసెలో ఉన్న కరిపల్లి వెంకటేశ్వరరావు వద్దకు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి పింఛన్ అందజేసి, వారి యోగక్షేమాలను ఆరా తీశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పేదలకు ఇబ్బంది కలగకూడదని ఒకరోజు ముందుగా ప్రభుత్వం పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు. కాలనీవాసులతో మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకువస్తే, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వం ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. ఎంతోమంది పేదలు, దీర్ఘకాలిక రోగులు, దివ్యాంగులు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్‌మీదే ఆధారపడి జీవిస్తున్నారని, వారికి సకాలంలో పింఛన్ అందజేయాలనేదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ సొమ్మును అందజేయడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందని చెప్పారు. పేదల కళ్లలో ఆనందం చూడటం కోసం ప్రతీనెలా ఒకటో తేదీన పేదల దినోత్సవంగా నిర్వహిస్తూ, వారి ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయమని తెలిపారు. ఒకటో తేదీన కేవలం పింఛన్ పంపిణీ చేయడమే కాకుండా, ఆయా ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎమ్.ఎస్.ఎస్ వేణుగోపాల్, ఏపీవో పెన్షన్స్ టి.మురళీకృష్ణ, ఎంపిడిఓ జి.స్వాతి, సర్పంచ్ డి.సోమేశ్వరరావు, ఆర్.ఐ జి.లక్ష్మి కిరణ్, సెక్రటరీ పి.కనకారావు, ఇతర మండలస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్: మంత్రి నిమ్మల

### సంక్షేమ పథకాలను దేశానికి పరిచయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి



**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు -31:** తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికే చాటి చెప్పిన మహనీయుడు ఎన్.టీ.రామారావు అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు బ్రాడీపేటలో శనివారం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి మంత్రి రామానాయుడు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజలకు స్ఫూర్తి ఆదర్శప్రాయుడు అని అభివృద్ధి,సంక్షేమానికి చిరునామా అని అటువంటి మహానుభావుని విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని స్పష్టం చేశారు. విగ్రహం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నడివిధుల్లోనే కాదు, ప్రపంచానికే చాటిచెప్పిన మహా పురుషుడు ఎన్టీఆర్ అని మంత్రి కొనియాడారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు, పథకాలు అమలుచేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీవి, పేచ్చేటి బాబు, జక్కంపూడి కుమార్, పొట్నూరి శ్రీనివాస్, ధనాని ప్రకాష్, సుబ్బారావు, రమేష్, బత్తుల మేరీ కుమారి, దేవగానుల వరలక్ష్మి , మైగాపుల పద్మజ, కొలుసు అనసూర్య, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 31 :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా అధికారులు, మండల తహసీల్దార్ లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చెయ్యాలని, అవసరమైన సహాయక చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కూలిపోయే భవనాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో కాకినాడ కలెక్టరేట్లో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. వర్షాలు కారణంగా ఎదైనా సమస్య తలెత్తితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ -1800 4253077 సమాచారం అందించాలని ఆయన తెలిపారు. ఇందుకు 24 గంటలు సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 31వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యహనం 2 గంటల వరకు జె. హర్షిత జూనియర్ అసిస్టెంట్ ఫోన్ నెంబర్ 7995454117,

మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 8:00 వరకు ఎంఎస్ సందీప్య జూనియర్ అసిస్టెంట్ ఫోన్ నెంబర్ 9505185244, రాత్రి 8 గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకు ఐ.రఘు తేజ 9553393102,

సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం ఏడు గంటలకు నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పి.దుర్గాప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ -9398055 733, మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పి. సత్య శ్రీకాంత్ సీనియర్ అసిస్టెంట్- 8885391239, రాత్రి 8 గంటల నుంచి ఉదయం 7:00 వరకు డి. సత్తిరాజు జూనియర్ అసిస్టెంట్ -9492288693 నెంబర్లలో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు .జిల్లాలో వర్షాల వలన ఎటువంటి ఇబ్బంది ఏర్పడినా రోడ్లు తెగినా, చెట్లు కూలినా, ట్రాఫిక్ ఇబ్బంది కలిగినా టోల్ ఫ్రీ నెంబర్ కి గాని కంట్రోల్ రూమ్ లో ఉన్న సిబ్బంది ఫోన్ నెంబర్లకు గాని ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.అంతేకాక సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నూ, తాసిల్దార్ కార్యాలయాల్లోనూ కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని సమీప తాసిల్దార్ కార్యాలయానికి గాని, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం గానీ తెలియజేయవచ్చునని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.

## జిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు

### 08935 299912,08935 293448

### జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన కలెక్టర్ దినేష్



**గంగవరం /పాడేరు,పెన్ పవర్,ఆగస్టు31 :** రానున్న మూడు నాలుగు రోజులు జిల్లాలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.ఈ మేరకు శనివారం సాయంత్రం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు.కలెక్టరేట్లో 24 గంటలు పనిచేసే విధంగా 08935299912, 08935293448 నంబర్లతో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశారు.అదేవిధంగా పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ కార్యాలయాలు,సబ్ కలెక్టర్ కార్యాలయాలలో కూడా కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని తహశీల్దార్ %�డ% ఎంపీడీఓ కార్యాలయాలలో

-9లో

# అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది





యుటిఎఫ్ నాయకులు

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజంలో ఉపాధ్యాయుడు ఎంతో ఆదర్శప్రాయుడని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కే కృష్ణ, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంబాబు, వెంకటేశ్వరరావు అన్నారు. పెద్ద అడ్డపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎం టి ఎస్ ఉపాధ్యాయురాలు తూలూరి హాదస్సా బేబీ వైనింగ్ పదవీ విరమణ సందర్భంగా యుటిఎఫ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. 1998 డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలవల్ల శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం పొందలేకపోయారన్నారు. 2023 ఏప్రిల్ లో ఎంటి ఎస్ ఉపాధ్యాయురాలుగా చేరి 15 నెలలు మాత్రమే ఉపాధ్యాయురాలుగా పని చేశారన్నారు. ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత కుమారి, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. పవిత్రమైనదని భావి భారత పౌరులను తీర్చిదిద్దే అపూర్వమైన బాధ్యత ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని, హదస్స పనిచేసింది తక్కువ కాలమే అయినప్పటికీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని, వారి శేష జీవితం ఆరోగ్యం తో ఉండాలని వారు ఆకాక్షించారు. గ్రామస్తులు కూడా ఘనంగా సన్మానించారు.

అలాగే పెద్ద అడ్డపల్లి అంగన్వాడి వర్కర్ సువర్ణ కుమారి పదవి విరమణ పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు సునీత కుమారి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ ఎం. నాగదేవి , యుటిఎఫ్ మహిళ అధ్యక్షురాలు రుక్మిణి, సహ అధ్యక్షులు కారం బొజ్జి దొర, మహిళా నాయకులు కారం లక్ష్మి, కె. భవాని,ఎస్ ఆర్ విజయ లక్ష్మి, ట్రెజరర్ సత్య కిరణ్ రెడ్డి, జి. వి. వి. సత్యవేణి, వి. వెంకటలక్ష్మి మరియూ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శని త్రయోదశి పర్వదినం మందపల్లికి పోటెత్తిన భక్తులు





**కొత్తపేట, పెన్ పవర్ ఆగస్టు31:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం

శని త్రయోదశి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ఘనంగా తైలాభిషేకములు నిర్వహించారు.

సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేసినారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు ఆలయం వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించినారు.అనపర్తి నియోజకవర్గం శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదములను అందజేసినారు.

ఈసందర్భంగా శనివారం తైలాభిషేకములు ద్వారా 21లక్షల41వేల370 రూపాయలు,ఆన్లైన్ ,పరోక్ష పూజలు ద్వారా 5లక్షల29వేల200రూపాయలు, అన్న ప్రసాదం విరాళాలుగా 47వేల500రూపాయలు మొత్తం వెరసి రూ.27లక్షల18వేల70 రూపాయలు ఆదాయం వచ్చినదని ఆలయ కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు.

## పవన్ జన్మదినం సందర్భంగా పేదలకు భోజనం పంపిణీ



**పెనుమంట్ర, పెన్ పవర్,ఆగస్టు-31:**జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆచంట నియోజకవర్గంలో నిర్వహించు ఐదు రోజులు వేడుకల్లో భాగంగా మూడవ రోజు జనసేన నాయకులు చిట్టూరి అప్పారావు కుమారుడు చిట్టూరి రామకృష్ణ సౌజన్యంతో పేదలకు భోజనం పార్సిల్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్, ఆచంట మండలం ఉపాధ్యక్షులు తోట ఆదినారాయణ, వల్లూరు గ్రామ అధ్యక్షులు కడిమి ఉమా మహేశ్వరస్వామి, సేవే మార్గం - సేవే లక్ష్యం ట్రస్ట్ చైర్మన్ నల్లా రాధాకృష్ణ జనసేన ఆచంట మండలం కార్యదర్శి కాపవరపు రామకృష్ణ, చిట్టూరి రాంబాబు, ఆచంట మండలం సెక్రెటరీ పంపన శ్రీనివాస్, తోట సాయిబాబా,నారిన రాంబాబు రుద్ర కాసు, అడపా హేమంత్, దివి సాయి, బండి నర్సిహారావు, మొదలగువారు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు



జోరు వానలో ఆగని పెన్షన్లు పంపిణీ



**గంగవరం పెన్ పవర్ ఆగస్టు 31:**పేద ప్రజల పాలిట వరం ఎన్టీఆర్ భరోసా పథకమని కూటమి నాయకులు అభివర్ణించారు. శుక్రవారం సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సచివాలయం సిబ్బంది శనివారం ఉదయం నుండి జోరు వానలో పెన్షన్లు పంపిణీ చేపట్టారు.

గంగవరం పంచాయతీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కూటమి నాయకులకు సూచించారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమాల్లో భాగంగా మొల్లేరు లో జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పాము అర్జున పాల్గొన్నారు. అలాగే గంగవరం పెద్దడపల్లి గ్రామాల్లో జరిగిన పంపిణీ కార్యక్రమాల్లో టిడిపి మాజీ మండల కోఆప్షన్ సభ్యులు కొమ్మన చిన్నారావు జనసేన మండల పార్టీ అధ్యక్షుడు, కే సిద్దు, జనసేన ఉపాధ్యక్షులు గవర్ రాజు వెటర్నరీ ఆఫీసర్ నాగేశ్వరరావు మహిళా పోలీస్ గంగభవాని ,అలాగే ఎండపల్లి పంచాయతీ,పెద్ద అడ్డపల్లి,చిన్న అడ్డపల్లి, గ్రామాల్లో పార్టీ నాయకుడు మొల్ల చిన్నిబాబు, భూత్ ఇన్చార్జ్ వినయ్, ఏఎన్ఎం అనూష మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్వహణలో పారదర్శకత లోపం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 31:** మాధవరం గ్రామదేవతల ఆలయ నిర్వహణలో పారదర్శకత లోపించిందని దీనిపై గత నిర్వహణ కమిటీ లెక్కలు చెప్పాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండలంలోని మిలిటరీ మాధవరం లో గ్రామదేవతల ఆలయం వద్ద శనివారం గ్రామస్తులు సమావేశమయ్యారు. గత ఆలయ కమిటీలు ఐదేళ్ల కనీసం లెక్కలు చెప్పలేదని ఆరోపించారు. దీనికి తోడు ఎనిమిది తులాల అమ్మవారి సూత్రాల తాడు మాయమైందని తెలిపారు . వాటి గురించి అడిగితే చెప్పే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ ఫుల్ స్టాప్ పెట్టి కొత్త కమిటీ ఏర్పాటుకు గ్రామసభ వేస్తే దానికి పాత కమిటీ సహకరించకపోగా కొంతమంది వైసీపీ నాయకులు చేరి రాజకీయ రంగు పులుకుతున్నారని చెప్పారు. ఈ అంశాల స్థితిపై ఆదివారం గ్రామ సభ నిర్వహిస్తామని అక్కడే అమ్మవారి ఆలయ కమిటీని నియమిస్తార న్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వన్నెండి వరహాలు, గ్రామ ఉపసర్పంచ్ బందారు నాగరాజు, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం నాయకుడు గోపిశెట్టి భరతుడు, నాయకులు బాలం కృష్ణ, పతి రఘు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకాలువ ఉధృతి పరిశీలన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 31:** మండలంలోని మాధవరం వద్ద ఉన్న ఎర్రకాలువ ప్రవాహ ఉధృతిని భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం అసెంబ్లీ కన్వీనర్ ఈతకోట తాతాజీ శనివారం పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉదయం నుంచి సాయంత్రానికి ఎర్ర కాలువ ప్రవాహ ఉధృతి బాగా పెరిగిందని గ్రామస్తులు తెలిపారు. తాతాజీ మాట్లాడుతూ శనివారం రాత్రికి ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కాలువ పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి నగేష్, కో' కన్వీనర్ అసెంబ్లీ రామగాని సత్యనారా యణ, బండి శ్రీను, గంధం రామకృష్ణ, షేక్ బాజీ, మాధవరం గ్రామ ప్రజలు ఉన్నారు.ు

# పింఛన్లు పంపిణీ సక్సెస్



కూటమి ప్రభుత్వ ముందుచూపుపై ప్రజల హర్షం

**పెనుమంట్ర, పెన్ పవర్, ఆగస్టు 31:**పెనుమంట్ర మండలంలో జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అధికార యంత్రాంగం, కూటమి నాయకులు సహకారంతో పంపిణీ విజయవంతం అయింది. ప్రతి నెల 01వ తేది లబ్ధిదారులకు ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేసేది. ఈసారి సెప్టెంబర్-01వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో కూటమి ప్రభుత్వం ఒక్కరోజు ముందుగానే అంటే ఆగస్టు-31వ తేదీనే పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టి లబ్ధిదారులు మన్ననలు పొందటం విశేషం. ఇదిలా ఉంటే గత ప్రభుత్వాలు ఏప్పుడు ఇలాంటి ముందుచూపుతో ఆలోచించిన దాఖలాలు లేవు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల్ని లబ్ధిదారులను ఆశ్చర్యానికి గురి చేస్తూ 31వ తేదీనే పింఛన్ల పంపిణీ చేపట్టడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సుపరిపాలన తీరుపై ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే కదా మంచి పరిపాలన అంటూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఆనందం వ్యక్తపరిచిన తీరు తమకు ఎంతో ఆనందం ఇచ్చిందని నాయకులు, అధికార యంత్రాంగం హర్షం వ్యక్తం చేసింది.

## నగరంలో 95.04 శాతం పింఛన్ల పంపిణీ

కమిషనర్ భావన



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 31 :**కాకినాడ నగరంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని 95.04 శాతం పూర్తి చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 30,210 మంది పింఛను లబ్ధిదారులకు సెప్టెంబర్ నెల పింఛను సొమ్ము పంపిణీని ఒకరోజు ముందే ఆగస్టు 31వతేదీ శనివారం ఉదయం నుంచే ప్రారంభించారు. ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షంలోనూ ఉదయం ఆరు గంటల నుంచే పింఛనుదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి పింఛను సొమ్ము సిబ్బంది అందజేశారు. ప్రతి 50 మంది పింఛనుదారులకు ఒక కార్యదర్శిని నియమించి ఈ ప్రక్రియను సజావుగా జరిగేలా కమిషనర్ భావన ఆదేశించారు. నగరంలోని 48వ డివిజన్ ఎస్.అచ్యుతాపురంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. పింఛన్లు ఎలా అందజేస్తున్నదీ గమనించారు. పలువురికి పింఛను సొమ్ము అందజేశారు.మొత్తం 30,210 పింఛన్లకు గాను 28711 పింఛన్లు అందజేసి, 95.04 శాతం పింఛన్ల పంపిణీని పూర్తి చేశామని కమిషనర్ భావన తెలిపారు. మరుసటి రోజులలో మిగిలిన ఫించన్ కూడా బట్వాడా చేయబడుతుందని తెలిపారు.

## గంగవరంలో తల్లి కోసం ఒక చెట్టు




**గంగవరం ,పెన్ పవర్, ఆగస్టు 31:**రాష్ట్రీయ పోషన్ మహా 2024 కార్యక్రమంలో భాగంగా శనివారం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ లక్ష్మి ఆధ్వర్యంలో ప్రతి తల్లి కోసం ఒక చెట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతి అంగన్వాడీ కేంద్రం స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ నెల అంతా పోషణ్ మహా కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు స్వామి నాయుడు పిలుపు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 31:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిగూ డెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు స్వామి నాయుడు పిలుపుని చ్చారు. తాడేపల్లిగూడెం అభిమానులతో పాటు జన సైనికులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మెగా అభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని చిరంజీవి నినాదాన్ని అందరూ పాటించి మెగా కుటుంబం చేస్తున్న సేవా కార్యక్రమం లో భాగస్వాములు కావాలన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజున చేసే ఈ కార్యక్రమం ఆయనకు కానుక కానుందన్నారు.

# ఘాట్ రోడ్లలో భారీ వాహనాలు నిషేధం

## జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**గంగవరం /పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 31:** రానున్న మూడు నాలుగు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఘాట్ రోడ్ లో భారీ వాహనాల రాకపోకలు నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.అందులో భాగంగా నర్సీపట్నం సీలేరు ఘాట్ రోడ్, వడ్డాది పాడేరు ఘాట్ రోడ్, అరకు అనంతగిరి ఘాట్ రోడ్, రంపచోడవరం మారేడుమిల్లి చింతూరు ఘాట్ రోడ్ లలో భారీ వాహనాలు రాకపోకలు నిషేధించడం అయిందని, భారీ వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు.అదేవిధంగా భారీ వాహనాలు ఘాట్ రోడ్లలో రాకపోకలు సాగించకుండాసంబంధిత అధికారులు తమ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## విస్తారంగా వర్షాలు జలమయమైన వీధులు, రహదారులు



**కరప, పెన్ పవర్, ఆగస్టు 31:**అల్పపీడన ప్రభావంతో మండలంలో రెండురోజులుగా ముసురుపట్టి, విస్తారంగా వర్షాలు పడుతుండటంతో పలుగ్రామాల్లోని వీదులు, పల్లపు ప్రాంతాలు, కాలనీలు బురదమయమై రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం, శనివారం ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో జనజీవనం స్తంభించింది. పలుగ్రామాల్లో పూర్తిస్థాయిలో డ్రెయిన్లులేక రోడ్డుపైనే నీరునిలబడిపోయింది. దీంతో ప్రయాణికులు, వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు. నడకుదురు, కరప, వలసపాకల, గురజానాపల్లి గొడ్డటిపాలెం తదితర గ్రామాల్లోని మెయిన్ రోడ్లు. కాలనీలు, శివారు ప్రాంతాలు బురదమయమై ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. కరప, గురజనాపల్లి, గొర్రిపూడి తదితర గ్రామాల్లోని హైస్కూల్ గ్రౌండ్లలో నీరునిలబడి పోయి చిత్తడి, చిత్తడిగా మారింది. గ్రామాల్లోని వీధులు, రహదారులు వర్షంనీటితో చెరువులను తలపిస్తున్నాయి. మురుగు, పంటకాలువలు వర్షానికి తోడు పైమండలాల నుంచి వచ్చే ముంపునీటితో పొంగి ప్రవహిస్తున్నాయి. డ్రెయిన్లకు ఔట్లెట్లు లేకపోవడంతో మురికినీరు వర్షంనీరు వెళ్లే దారిలేక రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు జలమయమవుతున్నాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగులు బురద నీటిలోంచే రాకపోకలు జరుపుతున్నారు. కరపలోని మండల విద్యావనరులకేంద్రం, పోలీసు స్టేషన్ వద్ద నీరునిలబడిపోయింది. మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో మోకాలులోతు నీరునిలబడిపోవడంతో సిబ్బంది, కార్యాలయానికి వచ్చేవారు నీటిలోంచి రావడానికి ఇబ్బందులకు గురయ్యారు. పనులకు వెళ్లక తాపీ పనివారు, ఉపాధికూలీలు, కాకినాడవెళ్లే జట్టుపనివారు, భవననిర్మాణ కార్మికులు ఇళ్లకే పరిమితమయ్యారు. తీసిన ఇటుకలు వర్షాలకు నానిపోయి నష్టం వాటిల్లిందని యజమానులు తెలిపారు.

# అభివృద్ధి పనులపై అంత నిర్లక్ష్యమా..





- అధికారులను నిలదీసిన కౌన్సిల్ సభ్యులు
- వాడీవేడిగా పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 31:** సమస్యలపై దృష్టి సారించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ అధికారులపై కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం నిర్వహిస్తున్న వారపు సంతతో పాటు మెయిన్ రోడ్ లో ఉన్న డైలీ మార్కెట్ అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలర్ త్సలికి సత్య భాస్కరరావు మాట్లాడుతూ సంత మార్కెట్ అభివృద్ధితో పాటు మున్సిపాలిటీకి అప్పగించిన నాలుగు ఎకరాలు ఆర్టీసీ స్థలాన్ని డంపింగ్ యార్డుగా అభివృద్ధి చెయ్యాలన్నారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ పెద్దాపురం శతాబ్ది పార్కు ఇటీవల పునః ప్రారంభం అయిందని, కానీ అక్కడ పూర్తిస్థాయిలో లైటింగ్ సిస్టమ్ లేకపోవడం వల్ల పార్కుకి వచ్చే సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెయిన్ రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై ఎన్నిసార్లు చెప్పినా అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, ఓ పక్క విష జ్వరాలు విజృంభిస్తున్నా సరే శానిటేషన్ అధికారుల తీరు అధ్వాన్నంగా ఉందని మండిపడ్డారు. అనంతరం పలు ప్రజా సమస్యలపై వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.వి. పద్మావతి, వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి, డిఇఇ కె.వి.ఎం.ఎం. ఆదినారాయణ, శానిటరీ ఇనస్పెక్టర్ డి. దావీదురాజు, కౌన్సిలర్లు విడదాసరి రాజా, ఆరెళ్ళ వీర్రాఘవులు, కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా పింఛన్లు





**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, ఆగస్ట్ 31:** రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతోందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సామాజిక భద్రత కింద వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర పింఛన్ దారులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. సామర్లకోట పట్టణంలోని 12వ వార్డు సచివాలయం పరిధిలో గల 22, 23, 24 వార్డులు, పెద్దాపురం పట్టణంలో స్థానిక కొత్తపేట పరిధిలోని 26, 28 వార్డుల్లో గల లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు రోజు కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేపట్టడం జరిగిందని, పేద ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రణాళికాయుతంగా ఏర్పాట్లు చేసి లబ్ధిదారులకు పెన్షన్ల మొత్తాన్ని అందించినట్లు తెలిపారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చిత్తశుద్ధితో ప్రభుత్వం సేవలందిస్తోందని, కొత్తగా అర్హులు ఎవరైనా ఉంటే వారిని కూడా గుర్తించి పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, అలాగే గతంలో వివిధ కారణాల వల్ల పెన్షన్లు నిలిచిపోయిన వారి జాబితాను మళ్లీ సమీక్షించి అర్హత ఉన్నవారికి కూడా లబ్ధి చేకూర్చనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సూరిబాబురాజు, తూతిక రాజు, మహమ్మద్ అరీఫ్ అలీ, అనివిళ్ళ శాస్త్రి, పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ కమీషనర్లు కె.వి. పద్మావతి, ఏ. శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా పెన్షన్ల పంపిణీ





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 31:** పెద్దాపురం మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. వర్షాలు కురుస్తున్నా సరే లెక్కచేయకుండా లబ్ధిదారులకు పెన్షన్ అందించారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవురోజుకావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేపట్టారు. పేద ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రణాళికాయుతంగా ఏర్పాట్లు చేసి లబ్ధిదారులకు పెన్షన్ల మొత్తాన్ని అందించినట్లు అధికారులు తెలిపారు. పేదల క్షేమాన్ని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారిపై నిజమైన ప్రేమతో, చిత్తశుద్ధితో ప్రభుత్వం సేవలందిస్తోందని, సచివాలయ ఉద్యోగులతోనే ఇళ్ళ వద్దనే పెన్షన్ల మొత్తాన్ని అందించడం జరిగిందని కూటమి నాయకులు అన్నారు. కొత్తగా అర్హులు ఎవరైనా ఉంటే వారిని కూడా గుర్తించి పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అలాగే గతంలో వివిధ కారణాల వల్ల పెన్షన్లు నిలిచిపోయిన వారి జాబితాను మళ్లీ సమీక్షించి అర్హత ఉన్నవారికి కూడా లబ్ధి చేకూర్చనున్నట్లు చెప్పారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ






**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 31 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ది గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు ఐదు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 29,910, అన్నదాన విరాళాల ద్వారా రూ.53,578, కేశ ఖండన ద్వారా రూ. 5,840, తులాభారం ద్వారా రూ. 250, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 7,875, మొత్తం రూ. 97,453 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు మూడువేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ భారత్ ఐటిడిఏ పి వోతో ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్



**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 31:**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్, పిఓ అపూర్వ భారత్ ను కలిసి. ఏజెన్సీ మన్య ప్రాంతంలో అభివృద్ధికి బాటలు వేయాలని విద్య వైద్యం తో పాటుగా అన్ని రకాల రంగాల్లో ఏజెన్సీ వాసులు ముందుండేలా చూడాలని ఆయుర్వేదం పట్ల ప్రజలకు అవగాహన కల్పించే అవకాశం, ప్రభుత్వ సహకారం కావాలని ఆదివాసీల అభివృద్ధి ఐటిడిఏ ధ్యేయమని అందుకు తన వంతు సహకారం కూడా ఉంటుందని జమాల్ ఖాన్ తెలియజేశారు.

# నవరాత్రి ఉత్సవాలకు రాటముహూర్తం



**కరప, పెన్ పవర్, ఆగష్టు 31:**స్థానిక కొత్తపేటవీధి పాతవినాయకుని గుడిసెంటర్లో శనివారం గణేష్ బాలభక్త బృందం సభ్యులు గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు రాట ముహూర్తంచేశారు. ప్రతియేట ఇక్కడ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. వినాయకున్ని నిలిపేందుకు ముందు పందిరి రాట ముహూర్తంచేసి, భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. ఇక్కడ గత 11 సంవత్సరాలుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు గణేష్ బాలభక్త బృందం సభ్యులు తెలిపారు. అలాగే మండల పరిధిలోని పలుగ్రామాల్లో కూడా ఆయా ఆలయకమటీల ఆధ్వర్యంలో పందిరిరాట ముహూర్తంచేసి, వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మనుగడ

- ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 31:** పర్యావరణ పరిరక్షణతోనే మానవుని మనుగడ సాధ్యమని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శనివారం పెద్దాపురం నుంచి జగ్గంపేట వెళ్లే రహదారిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ప్రాణవాయువుని ఇచ్చే చెట్లను కాపాడితే భావితరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు, తూతిక రాజు, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థులకు విద్యతో పాటు మెనూ తప్పనిసరి





**వైరామవరం, పెన్ పవర్, ఆగస్టు 31 :** వసతి గృహాలలో విద్యార్థులకు విద్యతో పాటు, మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం డిప్యూటీ వార్డెన్, ప్రధాన ఉపాధ్యాయులను ఆదేశించారు.

శనివారం ఉదయం యార్లగడ్డ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో డార్మెటరీ, కిచెన్ రూమ్ లను పరిశీలించారు. పి.ఎర్రగొండ లో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను, గురుకుల కళాశాలను తనిఖీ చేశారు.ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు.పి వో వెంట వైరామవరం ఎంపీడీవో కే బాపన్న దొర ఉన్నారు.

## భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న సెలయేర్లు



**వై రామవరం,పెన్ పవర్,ఆగస్టు 31:** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు సెలయేర్లు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

గత కొద్ది రోజుల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ఉన్న పెద్దేరు, కన్నేరు, దుమ్ము కొండ కాలువ,గురమంద కాలువ ఉధృతంగా ప్రవహిస్తున్నాయని స్థానికలు తెలిపారు. ప్రస్తుతం అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల మెరక పంటలకు, వరి చేలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా శనివారం ప్రాథమిక పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు.

# మానసిక దివ్యాంగురాలికి పింఛన్ సొమ్ము అందజేసిన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 31 :**సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజే ముందుగానే పింఛన్ పంపిణీ చేయడంతో కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం కాకినాడ పట్టణం చీడీలపొర, రామారావు పేట 39వ వార్డులోని పుట్టుకతో మానసిక వ్యాధితో బాధపడుతు మంచానికే పరిమితం అయిన పెదప్రోలు దివ్యా(21) ఇంటికి వెళ్లి స్వయంగా కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు వార్డు సచివాలయం సిబ్బందితో కలిసి పింఛను సొమ్ము అందజేశారు. అదేవిధంగా చిడీలపొర చుట్టు పక్కల ఉన్న వృద్ధులకు పింఛను సహాయాన్ని ఎమ్మెల్యే కొండబాబు ఈ సందర్భంగా అందజేశారు. అనంతరం కాకినాడ కలెక్టరేట్ లో మీడియా ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకినాడ పట్టణంలో ఒకరోజు ముందే పింఛన్లు కంపెనీ కార్యక్రమం పండగ వాతావరణంలో సాగుతుందన్నారు.గత ప్రభుత్వం నెల మొదటి రోజు సెలవు దినం అయితే పింఛన్ పంపిణీ చేసేది కాదని, నేడు కూటమి ప్రభుత్వం సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజే ముందుగానే ఆగస్టు 31న పింఛన్ పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా మూడవ నెల పింఛను పంపిణీ గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో లబ్ధిదారులు ఇంటి వద్దే విజయవంతంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. గత ప్రభుత్వానికి పరిపాలనలో సరైన అనుభవం, ప్రజా సేవపై అవగాహన లేకపోవడం ఇలాంటి ఇబ్బందులు పింఛన్దారులు ఎన్నో ఎదుర్కొన్నారన్నారు.చాలా చోట్ల విస్తరంగా వర్షాలు కురుస్తున్నా.. వేకువజాము నుంచే పింఛను పంపిణీ ప్రారంభమైయిందన్నారు. మధ్యాహ్ననికి 90 శాతం పంపిణీ పూర్తి అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వ్యవస్థలతో సమర్థవంతంగా పని చేయించుకునే పరిపాలన అనుభవం కూటమి ప్రభుత్వానికి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పరిపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి, అన్ని రంగాల బలోపేతానికి అణుగుణంగా కార్యచరణ ప్రణాళికలను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ప్రాముఖ్యంగా విద్య, వైద్య, వ్యవసాయం,పారిశ్రామికరంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కూటమి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు.ఎమ్మెల్యే కొండబాబు తమ పాప పరిస్థితిని తెలుసుకుని తమ ఇంటికి వచ్చి పింఛను సొమ్ము అందజేయడంతో పెదప్రోలు దివ్య తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దివ్యా తండ్రి ఎమ్మెల్యే కొండబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 39వర్డు సచివాలయ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ చేసిన ఈఓకు ఘనసత్కారం



**కరప, పెన్ పవర్, ఆగష్టు 31:** మండలం యండమూరులో వేంచేసిన సామ్రాజ్యలక్ష్మి, గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పదవీవిరమణచేసిన దేవాదాయశాఖ ఈఓ పీవీఎస్ఎస్ రాజు దంపతులను గ్రామసర్పంచ్ మారెళ్ల శివ, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావులు ఘనంగా సత్కరించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకుడు పెద్దింటి సీతారామం ఈఓ దంపతుల పేర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, ఆశాఖ సిబ్బంది సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. దేవాదాయశాఖ గుమాస్తా కే.రఘు, వైఎస్సార్సీపీ నాయకులు రెడ్డి శ్రీనివాస్, మీసాల చక్రం తదితరులు పాల్గొన్నారు.

## అంధురాలికి పింఛన్ అందించిన ఐటిడిఎ పిఓ





**వై రామవరం /అడ్డతీగల, పెన్ పవర్,ఆగష్టు 31 :** మండల కేంద్రమైన వై.రామవరం లో శనివారం ఉదయం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అందురాలికి ఇంటికి వెళ్లి పింఛను అందించారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే సామాజిక పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని పీవో తెలిపారు. అల్ప పీడన ప్రభావంతో భారీగా కురుస్తున్న వర్షాలను కూడా లెక్కచేయకుండా ప్రభుత్వ ఉద్యోగులందరూ పించన్ దారుల ఇండ్లకు వెళ్లి శనివారం ఉదయం 5 గంటల నుండి పంపిణీ చేయడం జరిగిందని పీవో తెలిపారు. అదేవిధంగా అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామంలో సామాజిక పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని ప్రాజెక్ట్ అధికారి సింహాచలం తెలిపారు. మొదటి రోజే పింఛన్లు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి ఆశా భావం వ్యక్తం చేశారు. అనివార్య కారణాలవల్ల శనివారం పింఛన్ తీసుకోలేని లబ్ధిదారులకు సోమవారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పింఛన్ల పంపిణీలో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా అలసత్వం వహించిన ఎడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి హెచ్చరించారు. ఒక్కరోజు ముందే సామాజిక పింఛన్లు పంపిణీ ఇంటింటికి వచ్చి చేయడంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## 95శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ పూర్తి..

ఎం.పి.డీ.వో డి.ఎన్.రత్నకుమారి.



**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు31:**మండలంలో ఇందుకూరు-1 ఏనుగుల గూడెం ఆర్.అండ్.ఆర్ కాలనీలో ఎంపీడీవో డి.ఎన్.రత్నకుమారి, దేవీపట్నం పంచాయతీ సర్పంచ్ కుంజం రాజమణి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఎం.పి.డీ.వో మాట్లాడుతూ దేవీపట్నం మండలం 14 పంచాయతీలలో సచివాలయ సిబ్బందితో 95శాతం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేశారని, మిగిలిన లబ్ధిదారులకు సోమవారం పెన్షన్లు అందజేస్తారని,అందరూ అందుబాటులో ఉండే తీసుకోవాలని తెలియజేశారు. దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి మాట్లాడుతూ పెన్షన్ తీసుకోవలసిన లబ్ధిదారులు అందరూ సోమవారం అందుబాటులో ఉండి తీసుకోవాలని,కొత్త పెన్షన్ మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి త్వరలోనే ఆదేశాలు వస్తాయని,అర్హులైన వారు అందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## భారీ వర్షం నడుమ ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ






**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగష్టు 31:** ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఆగస్టు 31 నే ప్రతి ఒక్క పెన్షన్ దారుడు కి అందాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు,అధికారులు ఆదేశించారు. శనివారం తెల్లవారుజాము నుండి వర్షాలు సైతం లెక్కచేయకుండా ఐదు గంటల నుండి అధికారులతో పాటు కూటమి నాయకులు కలిసి పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు . సెప్టెంబర్ 1న ఇవ్వాల్సిన పెన్షన్ ఆదివారం సెలవు దినం కావడంతో ఆగస్టు 31 శనివారమే పెన్షన్ దారులు అవ్వకు వికలాంగులకు వృద్ధులకు వారి ఇంటి వద్ద అందించడం జరిగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా , ఫంక్షన్ దారుడు కు ఒక రోజు ముందే అందించాలని ప్రభుత్వ ఆదేశాలతో ఉమ్మడి కూటమి నాయకులు అధికారులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది.

## ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

● ఆరో డివిజన్ ఇంచార్జ్ పోలిపల్లి జగన్



**కాకినాడ.పెన్ పవర్ ఆగష్ట్ 31 :**ఒకరోజు ముందుగానే వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని పోలిపల్లి జగన్ అన్నారు.ఆగస్టు 31వ తారీకు అయిన శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆరోవ డివిజన్ లోని విముక్తి కాలనీలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా లెప్రసీ రోగులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందించడంతో కాలనీవాసులు స్థానిక నాయకుడైన పోలిపల్లి జగన్ కు అదే విధంగా సిటీ ఎమ్మెల్యే కొండబాబు కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పోలిపల్లి జగన్ మాట్లాడుతూ వర్షాల వల్ల ఏ పని లేకుండా ప్రజలు ఎంతో అవసరతలో ఉన్నారని ఒకరోజు ముందుగానే వృద్ధాప్య పెన్షన్లను,వికలాంగ పెన్షన్లను,వితంతు పెన్షన్లను అందించడం ద్వారా కూటమి ప్రభుత్వం వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరో డివిజన్ ఇంచార్జ్ పోలిపల్లి జగన్ తో పాటు సచివాలయం అడ్మిన్ మల్లిబాబు స్థానిక నాయకులు రాయుడు లక్ష్మణ్ పి మనోజ్ సాయికుమార్ కే కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పొలం పిలుస్తోంది పోస్టర్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే చి రి బాలరాజు




**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 31:** రైతే రాజు అనే నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేస్తుందని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు ఆయన నివాసం వద్ద పొలం పిలుస్తోంది పోస్టర్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు రావాలంటే వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలని అన్నారు. శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేస్తే అధిక ఉత్పత్తి తో పాటు లాభాలు కూడా సాధించవచ్చు అని అన్నారు. రైతులు ప్రతి మంగళ, బుధవారాలలో ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి ఏ బుచ్చిబాబు, నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, పండు భాస్కర్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల లో వైద్య శిబిరం




**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 31 :**స్థానిక సాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ ,పీజీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి. ఈ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ ఆదిత్య విద్యా సంస్థలు అపోలో షైన్ తో అనుసంధానమై తమ కళాశాలలోని విద్యార్థులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ఉచితంగా వైద్య సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మెరుగైన సమాజం కోసం యువత పాత్ర ప్రత్యేకమైనది. మానసిక శారీరక ఆరోగ్యం చాలా ఆవశ్యకమని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె.కరుణ మాట్లాడుతూ తమ కళాశాల ప్రాంగణంలో అపోలో షైన్ ఫౌండేషన్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ కు చెందిన జనరల్ ఫిజీషియన్స్, డెంటల్ , ఆప్తమాలజీ విభాగం వారిచే ఉచితంగా కళాశాల విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.తమ కళాశాలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.నాగ శ్రీకాంత్ అపోలో హాస్పిటల్ కు చెందిన జనరల్ వైద్యనిపుణులు ఆర్.అభిరామ్,ఎం.బిందు, దంత వైద్య నిపుణులు ఎస్. కె.నూరనీ కళ్ళ వైద్య నిపుణులు డి.కుమార్, కోఆర్డినేటర్ కె.సురేంద్ర ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, కె.నవ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు.

## వాడపల్లి వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఏడు ప్రదక్షిణాలు నిర్వహించిన భక్తులు

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగష్టు 31:** కోనసీమ ఏడు వారాల వెంకన్న దర్శనానికి వేకువ జాము నుండే ఆలయానికి భక్తులు పోటెత్తారు. విస్తృతంగా కురుస్తున్న వర్షాని సైతం లెక్కచేయకుండా ఏడువారాల వెంకన్న దర్శనానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శనివారం ఆలయ సన్నిధిలో స్వామి వారి మేలుకొలుపు సేవ ఐశ్వర్య లక్ష్మీ హోమం సుప్రభాత సేవ అలంకరణ ఉత్సవం ఆలయ అర్చకులు ఎంతో ఘనంగా నిర్వహించారు. స్వామి వారి మొదటి హారతి తో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. దూర ప్రాంతాల నుండి కాలినడకు వచ్చే భక్తులు గౌతమీ గోదావరి నదిలో తల స్నాలను ఆచరించి స్వామివారికి తలనీలాలు సమర్పించే భక్తులు తమ మొక్కుబడును చెల్లించుకుని సంప్రదాయమైన దుస్తులతో స్వామివారి దర్శించుకున్నారు. ఏడువారాల నోము నోచుకునే భక్తులు ఆలయం మాడ వీధుల్లో ప్రదక్షిణాలు నిర్వహించే భక్తులు భారీగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఏడు ప్రదక్షిణాలు నిర్వహించి స్వామివారి దర్శన భాగ్యం పొంది. స్వామివారి తేది ప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తోపు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. శనివారం ఒక్కరోజే స్వామి వారి ఆదాయం 18,04,861 రూ, వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ బి. కిషోర్ కుమార్ తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆత్రేయపురం ఎస్సై ఎస్ శ్రీనివాస్ తన సిబ్బందితో రక్షణ కల్పించారు.





## ఇసుక ట్రాక్టర్ సీజ్ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 31 :**అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు జీలుగుమిల్లి ఎస్ఐ పి నవీన్ కుమార్ తెలిపారు. శనివారం దర్భ గూడెం సమీపంలో ఇసుక ట్రాక్టర్ను గుర్తించి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు .పి రాజవరం చింతల వాగు నుండి ఇసుకను తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు .టీ నర్సాపురం మండలం సాలిగూడం గ్రామానికి చెందిన ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. మండలంలోని అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తాహసిల్దార్ శ్రీనివాసరావు

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** రాబోవు మూడు రోజులలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ నుండి హెచ్చరిక జారీ చేయడం జరిగిందని. అన్నీ గ్రామాల ప్రజలు అప్రమత్తముగా ఉండాలని, తాహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు కోరారు. వాగులు వంటి వాటి వద్దకు వెళ్లరాదని, మత్స్య కారులు చేపల వేటకు వెళ్లరాదని, తహశీల్దార్ హెచ్చరించారు. మరియు అందరూ గ్రామ రెవెన్యూ అధికారులను వారి వారి గ్రామాలలోనే అందుబాటులో ఉండి, ప్రజలందరిని అప్రమత్తం చేయాలన్నారు. ముఖ్యముగా సందర్శకులు ఎవరు కూడా ప్రాజెక్ట్ ల వద్దకు కొండ వాగులు వద్ద ఫోటోలు తీసుకొనుటకు చూడడానికి వెళ్లరాదని కోరారు. తహశీల్దార్ కార్యలయం వద్ద కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా సమస్య అయితే వెంటనే కంట్రోల్ రూమ్ నెంబరు - 6281771229 నెంబరుకు సంప్రదించాలని తహశీల్దార్ కోరారు. మూడు రోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## సెప్టెంబర్ 1న తాలూకా కేంద్రాల వద్ద ఏపిటీఎఫ్ నిరసనలు-జిల్లా అధ్యక్షులు దుర్గారావు



**తాళ్లపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 31:**సిపిఎస్, జిపిఎస్, యూపీఎస్ విధానాలు ఏవీ వద్దంటూ కేవలం పాత పెన్షన్ మాత్రమే కావాలంటూ కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏపిటీఎఫ్ నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు, ప్రధాన కార్యదర్శి ప్రత్తి సువర్ణరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. సీపీఎస్, జిపిఎస్, యూపీఎస్ విధానాలు ఏ విధంగానూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యం కావని వారు తెలిపారు.

## సెప్టెంబర్ 3 ఆశా వర్కర్ల ధర్నా జయప్రదం చేయండి.



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్టు31:** ఆశా వర్కర్స్ కి ఫిబ్రవరి 9వ తేదీన ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపిన అంశాలపై జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ మూడో తేదీన ఆశా 'డే' సందర్భంగా ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ నరసింహ నాయక్ కి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకత్వం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ 2024 ఫిబ్రవరి 8వ తేదీన ఆశా వర్కర్స్ చలో విజయవాడ నిర్వహించి డి వార్మింగ్ డే ను బాయ్ కట్ చేయడంతో ప్రభుత్వ అధికారులు ఆశా వర్కర్స్ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి కొన్ని అంశాలకు మినిట్స్ కాపీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటికి ఇంతవరకు జీవోలు ఇవ్వకపోవడం చాలా దారుణం అన్నారు ఉద్యోగులందర్నీ వయోపరిమితి 62 సంవత్సరాలకి చేస్తే ఆశా వర్కర్స్ ను 60 సంవత్సరాలకే ఏ విధమైన బెనిఫిట్స్ లేకుండా రిటైర్మెంట్ చేయడం తగదన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి కరోనా సమయంలో గానీ ఇతర వైరల్ ఫీవర్లు వచ్చిన సమయంలో గానీ ఆశా వర్కర్లు కీలక పాత్ర వహిస్తున్నారన్నారన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ చూసే ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్లలో అధికారులు ఇచ్చిన కొన్నింటికి జీవోలు ఇవ్వాలన్నారు. మట్టి ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు, రికార్డులు ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి ప్రసూతి సెలవులు, మెడికల్ లీవ్ లు, ప్రభుత్వ సెలవులు వీటన్నిటికీ జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ మూడవ తేదీన ఆశా డే లో భోజన విరామ సమయంలో ధర్నా చేయుటకు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకాడి పద్మావతి, ఎస్ లక్ష్మి, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఐ వి వ్యాప్తిని అరికట్టడమే చేంజెస్ ధ్యేయం

- చేంజెస్ ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవాని




**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 31:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ ఆదేశాల మేరకు చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా.? అవగాహన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. చేంజెస్ కమ్యూనిటీ హెల్త్ అవేర్నెస్, నేచురల్ గ్రీన్ ఎన్విరానల్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవాని మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం ద్వారా హెచ్. ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు,హెచ్. ఐ.వి/ఎయిడ్స్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,సుఖ వ్యాధులు గురించి, సామాజిక మాధ్యమాల ద్వారా వీడియోలు, మీమ్స్, వంటి వాటి ద్వారా 1097 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు. పట్టణాలలోని అతి జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేస్తారు.గ్రూపు మీటింగులు పెట్టి హెచ్ ఐ వి గురించి చర్చిస్తారు. హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులతో మాట్లాడించి వారు ఎలా ఆరోగ్యంగా ఎలా జీవిస్తున్నారో తెలియచేస్తారన్నారు. హెచ్ ఐవి బాధితుల పట్ల వివక్ష కనబర్చకుండా వ్యవహరిస్తే వారు కృంగిపోకుండా సంతోషంగా బతకవచ్చనే విషయాన్ని తెలియజేసారు.సచివాలయాల ద్వారా డ్వాక్రా సంఘాల సభ్యులు, వారి స్నేహితులకు అవగాహనా కార్యక్రమాలు చేపడతారు. వారి మిత్రులలో,ఎవరైనా నడవడిక వేరుగా ఉంటే వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ జరిగేలా చూస్తారు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ (ప్రివెన్షన్,కంట్రోల్) యాక్టు -2017 సక్రమంగా అమలయ్యేలా వారికి అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్పా కుమారి,ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవాని సచివాలయం సిబ్బంది అగ్రహారంలో డ్వాక్రా సంఘాల లీడర్స్,చేంజెస్ సిబ్బంది అకౌంటెంట్ శివ , అవుట్ రీచ్ వర్కర్స్ రాము, నాగదుర్గ,సుశీల పాల్గొనడం జరిగింది.

## అధికారులందరూ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలి

**వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు 31 :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల లెవెల్ ఆఫీసర్ లందరూ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సూచించారు. భారీ వర్షాల కారణంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి మూడో తేదీ వరకు ఏ విధమైన సెలవులు గాని, పర్మిషన్ గాని ఇవ్వవద్దని కలెక్టర్,పీవో ఆదేశించారు అన్నారు. ఈ ఆర్డర్లను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని ఎంపీడీవో అన్నారు. సెప్టెంబరు ఒకటి ఆదివారమైనా అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు.

# సమర్థవంతంగా "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ

- కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 31:**కూటమి ప్రభుత్వం లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమాన్ని సమర్థ వంతంగా అమలు చేస్తున్నట్లు కో ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, కో ఆర్డినేటర్,టీడీపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి నియోజక వర్గంలోని కరప మండలం లో నడకుదురు, పెనుగుదురు, కరప, వేములవాడ, వలస పాకల, కొరిపెళ్ళ గ్రామాల్లో,కాకినాడ రూరల్ మండలంలోని తూరంగి లో టిడిపి, కూటమి శ్రేణులు,సచివాలయం సిబ్బందితో కలిసి భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛనుదారులకు నగదును అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదన్నారు. పింఛను పంపిణీకి రోజులు గడిపేవారని విమర్శించారు.అవ్వా తాతలు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నేరుగా లబ్దిదారుల ఇంటి వద్దే తెల్లవారుజాము నుండే పింఛను అందిస్తున్నామని, సెప్టెంబర్ 1,ఆదివారం సెలవు కావడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా, ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు.సచివాలయ ఉద్యోగులకు పింఛను పంపిణీకి సంబంధించి ఎటువంటి టార్గెట్లు పెట్టలేదని, భారీ వర్షాలున్న ప్రాంతాల్లో పెన్షన్ పంపిణీ లో సచివాలయ ఉద్యోగులకు సీఎం వెసులుబాటు కల్పించారని భారీ వర్షాలున్న ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులుంటే వచ్చే ఒకట్రెండు రోజుల్లో పెన్షన్ పంపిణీ పూర్తి చేయవచ్చని ముఖ్యమంత్రి తెలిపారన్నారు.వర్షాలు లేని ప్రాంతాల్లో ఈరోజు తీసుకొని వారు ఎవరైనా ఉంటే మరల సోమ వారం నాడు వారికి పింఛను పంపిణీ చేస్తారని, తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం 64,61,485 మంది పింఛను లబ్ధిదారులకు రూ.2,729.86 కోట్ల అందిస్తున్నామన్నారు. వృద్ధులకు నెలకు రూ.4వేలు పింఛను ఇస్తుండగా.. దివ్యాంగులకు నెలకు రూ.6వేలు, పూర్తిగా దివ్యాంగులు అయితే వారికి నెలకు రూ.15వేలు పెన్షన్ ఇస్తోందని. అలాగే.. కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి నెలకు రూ.10వేలు ఇస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పక్కాగా ఒకటో తారీఖు లేదంటే ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేస్తున్నారన్నారని పింఛనుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారి తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల సంక్షేమానికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారు

- కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 31:** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కట్టుబడి ఉన్నారని దానికి రూ. మూడు వేల ఉన్న పింఛన్ సొమ్మును ఒక్కసారిగా రూ.4వేలు పెంచి అందించడమే నిదర్శనమని టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. రూరల్ మండలంలోని ఇంద్రపాలెం, చీడిగ, స్వామి నగర్ తదితర గ్రామాల్లో శనివారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికీ పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో చెప్పినట్లుగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలను ఒకరోజు ముందు ఇంటింటికీ పంపిణీ చేస్తోందని, సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పెన్షన్ రూ. వెయ్యి పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచారని, ఏప్రిల్, మే, జూన్ నెలల పెండింగ్ తో కలిపి అవ్వా తాతలకు రూ. 7వేలు పింఛన్ సొమ్ము అందజేయడం చారిత్రాత్మకమని వెంకటేశ్వరరావు గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని ఆయన ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ లో భాగంగా కూటమి ప్రభుత్వం చెప్పిందే చేస్తోందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి రామరాజ్యం వచ్చిందని, ప్రజలందరూ ఈ రామరాజ్యంలో సుభిక్షంగా ఉంటారని నులుకుర్తి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గవర శ్రీరాములు, కొప్పిసెట్టి నాగబాబు, దమ్ము నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## డివిజనల్ స్థాయి అధికారులతో మీటింగ్ నిర్వహించిన ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్





**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 31:**అంగన్వాడి కేంద్రం పరిశుభ్రత నిర్వహణను పరిశీలించి, ప్రీస్కూల్ పిల్లలతో ముచ్చటించారు. అంగన్వాడి కేంద్రం నందు ఎలక్ట్రిసిటీ సమస్యను గమనించి వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించవలసినది గా ఆదేశించారు. పోషణ మా ప్రారంభ వేడుక లో భాగంగా "తల్లి పేరుమీద ఒక చెట్టు మన రేపటికోసం" అనే కార్యక్రమము లో పాల్గొని అంగన్వాడి కేంద్రం నందు మొక్క నాటడం జరిగినది. ప్రతీ అంగన్వాడి కేంద్రంలో సమయానికి అనుబంధ పోషకాహారం ప్రీస్కూల్ పిల్లలకు అందేవిధంగా చూడాలని , ఆహారం యొక్క నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు తెలియజేసియున్నారు. అదేవిధంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు చింతూరు ఆఫీస్ నందు ప్రాజెక్ట్ పరిధి లో నున్న అన్నీ అంగన్వాడి కేంద్రాల్లో "ఏక్ పేడ్ మా కే నామ్" ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో నగరపాలక సంస్థలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



- నగరపాలక సంస్థ కమిషనర్ భావన

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 31 :**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులతో శనివారం కమిషనర్ సమావేశమయ్యారు.ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ముంపునీటి సమస్య లేకుండా చేయాలని ఆదేశించారు. అలాగే రోడ్లపై ఎక్కడా వర్షపు నీరు నిలిచిపోకుండా చూడాలని, వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా డ్రెయిన్లను శుభ్రపరచాలని సూచించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చెయ్యాలని, అవసరమైన సహాయక చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కూలిపోయే భవనాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో కాకినాడ నగరపాలక సంస్థలో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కమిషనర్ భావన తెలిపారు. వర్షాలు కారణంగా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1800 4255998 సమాచారం అందించాలని తెలిపారు. ఇందుకు 24 గంటలు సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచామని కమిషనర్ వెల్లడించారు.

## మండలంలో తొలి రోజు 88 శాతం పింఛన్లు పంపిణీ



**వై రామవరం,పెన్ పవర్, ఆగస్టు 31 :** వై రామవరం మండలంలో 17 పంచాయతి ల పరిధిలో 87.95 శాతం సామాజిక పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 31 తేదీ శనివారం ఉదయం 5 గంటల నుండి సామాజిక పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సచివాలయ, ఇతర శాఖల ఉద్యోగులు, వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేశారని తెలిపారు. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండలంలో 87.95 శాతం పింఛన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అనుకున్న దానికన్నా ఎక్కువగానే సక్సెస్ సాధించారని ఉద్యోగులను అభినందించారు. శనివారం పింఛన్లు అందుకోలేని లబ్ధిదారులు సోమవారం పింఛన్ల తీసుకోవచ్చని ఆయన అన్నారు.

## సంక్షేమం,అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం

మాజీ మేయర్ సుంకర పావని



**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 31:**తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పెన్షన్ల పథకాన్ని శాసనసభ్యులు వనమాడి కొండబాబు సూచనల మేరకు 28 వ డివిజన్ పెన్షన్ దారులకు మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందచేసారు.అదేవిధంగా 28 వ డివిజన్ లో కిడ్నీ డయాలసిస్ నిమిత్తము గ్రంధి లక్ష్మి కుమారికి రూ10,000 అందజేయటమైనది.ఈ సందర్భంగా లక్ష్మికుమారి మాట్లాడుతూ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 10,000 అందుకున్నందుకు నరేంద్ర మోడీ,చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,వనమాడి కొండబాబుకు కృత్షతలు తెలియజేసారు.

# మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

• జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 31:** తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శనివారం గండేపల్లి మండలం మల్లేపల్లిలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా పాత ఊరు సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉదయం 11:30 గంటలకే 50 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేశారన్నారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ముందు రోజే పింఛన్లు పంపిణీ చేపట్టిన కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, మారిశెట్టి భద్రం, దోమ్మా శ్రీను, దిడ్డి శ్రీను, అడబాల రామాంజనేయులు, బొల్లంరెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, తెలగరెడ్డి వీరభద్రరావు, రామకుర్తి నరసింహం, బొండా శీనుబాబు, కొల్లు త్రిమూర్తులు, కాటేపల్లి భద్రం, పంచికట్ల రామకృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు నామన రవి



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 31:**సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో శనివారం తెల్లవారుజాము నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇదే క్రమంలో తాళ్లపూడి గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్డీఏ కూటమి నాయకులు తెల్లవారు జామునుంచి జోరువానను కూడా లెక్కచేయకుండా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. టీడీపీ యువ నాయకులు నామన రవి, దూడలు నాగు, దూడల సత్తిబాబు, చెరుకువాడ శ్రీరాములు తదితరులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

## నేడు పడమటీది నాటకం పుస్తకం ఆవిష్కరణ






**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 31 :** జగ్గంపేటకు చెందిన ప్రముఖ కవి మిరప మహేష్ కవిత్వం పడమటీది నాటకం పుస్తకాన్ని ఆదివారం కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ రచయిత అద్దేపల్లి ప్రభు అధ్యక్షతన ఆవిష్కరించడం జరుగుతుందని కవి మిరప మహేష్ తెలిపారు. ఈ కవితా సంపుటిని హైదారాబాద్ కు చెందిన ప్రముఖ సాహితీవేత్త, కవిసంగమం వ్యవస్థాపకులు కవి యాకూబ్ ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసిద్ధ విమర్శకులు, కవి గుంటూరు లక్ష్మీ నరసయ్య, గౌరవ అతిథిగా సహజకవి మోకా రత్నరాజు హాజరవుతారన్నారు. పుస్తక సమాలోచన సుంకర గోపాల్ చేస్తారని, అనేకమంది కవులు, సాహితీవేత్తలు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రుల సమక్షంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిరప మహేష్ కోరారు.

## కోలాహలంగా పింఛన్ల పంపిణీ



**కొత్తపేట, పెన్ పవర్ ఆగస్టు 31:**పింఛన్ల పండుగ ఒకరోజు ముందే రావడంతో లబ్ధిదారుల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.వర్షాన్ని కూడా లెక్క చేయకుండా శనివారం కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో తృమా బాబు,అజ్జరపు అర్జున్, పప్పుల బుజ్జి, తృమా శ్రీను,బడుగు సదుబాబు,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ ను కలసిన ద్వారపూడి జనసేన నాయకులు



**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 31 :**మండపేట మండలం, ద్వారపూడి జనసేనపార్టీ నాయకులు శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు గార్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ కు మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చింతా శ్రీనివాస్ (దొరబాబు), ఉపాధ్యక్షులు కోట లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి సత్తి దుర్గాప్రసాద్, కార్యదర్శి పంతం మణికంఠ, సభ్యులు కుండా పెద్ద సత్తియ్య, గెద్దాడ చిన్నబాబు, లక్ష్మి వీరభద్రరావు, బండారు కృష్ణ, గజ్జి రమణ, కొవ్వలి సర్వారాయుడు, సాలాపు సత్యనారాయణ, చిక్కాల రాజు, రంబాల చక్రరావు, తోటకూర సురేష్, చింతా శివబాల, తదితర్లు పాల్గొన్నారు.

# జోరువానలో పింఛన్లు పంపిణీ





**కాజులూరు,పెన్ పవర్,ఆగస్టు31:**కూటమి ప్రభుత్వం ఆదేశాలమేరకు శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఒక వైపు జోరువాన కురుస్తున్నాఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెన్షన్ లబ్దిదారులకు అధికారులు,కూటమినేతలు పంపిణీ చేశారు.గొల్లపాలెం,శలపాక, తణుకువాడ, ఆర్యవటం,శీల,బంధనపూడి,మతుకుమిల్లి,చేదువాడ,తర్లంపూడి,అయితపూడి,తిప్పరాజుపాలెం,దుగ్గుదుర్రు,కుయ్యేరు,నామవానిపాలెం,జగన్నాధగిరి, కాజులూరు, ఒంటితాడి,మంజేరు,కోలంక,పెదలంక తదితర గ్రామాల్లో ఆయా పంచాయతీ,సచివాలయం సిబ్బంది,స్థానిక పార్టీనాయకులు సంయుక్తంగా పింఛన్ అందజేశారు. దాదాపు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 6గంటల నుంచే పింఛన్లు పింపిణీ చేశారు. నామవాని పాలెం,శలపాక,జగన్నాధగిరి పంచాయతీ పరిధిలో సర్పచ్‌లు భూపతిరాజు వెంకట సూర్యనారాయణ రాజు,పోతుల గనిరాజు,పంచాయతీ కార్యదర్శులు కె.అనంతలక్ష్మి, కె.ఈశ్వరి, ఎంపిటీసీ కొప్పన లక్ష్మి,గొల్లపాలెం సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక,శివ, జహంగీర్,అంగర శ్రీను, పెనుమాళ్ల వసుం వీరబ్రహ్మం,పేపకాయల బాబ్జీ,ఆర్యవటం సచివాలయం సిబ్బందితోపాటు పెంకే అప్పారావు, తదితరులు పింఛన్ పంపిణీ చేశారు.

## వైరల్ వ్యాధుల పట్ల తగిన చర్యలు తీసుకోండి

అధికారులతో ఫోన్ కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే సత్యానందరావు.




**కొత్తపేట, పెన్ పవర్ ఆగస్టు31:**ప్రజారోగ్యం విషయంలో వెనకాడేది లేదని వైరల్ వ్యాధులపై అధికారులు,ఉద్యోగుల అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు తెలిపారు.ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రబలుతున్న వ్యాధుల పట్ల తగిన చర్యలు తీసుకునేందుకు ఆరోగ్య,పంచాయితీ,త్రాగునీటి సరఫరా,డ్రైనేజీ తదితర అధికారులతో సత్యానందరావు టేలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ ఫీవర్ సర్వే నిర్వహించాలని అలాగే పంచాయితీ అధికారులు శానిటేషన్ పనులు చేయాలని ఆదేశించారు.అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వైద్యం,సురక్షిత త్రాగునీరు,పరిశుభ్రత అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే గ్రామ స్థాయి వైద్య ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల వైద్య పరీక్షలు,మందులు అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు వీటిని వినియోగించుకోవాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుమలత పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి







**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 31 :** గుడ్లవల్లేరు ఎస్.ఆర్.జి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఘటనను ఖండిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటన దుర్మార్గమన్నారు. అమ్మాయిల స్నానాల గదిలో సీక్రెట్ కెమెరాలు తో నగ్నంగా వీడియోలు తీస్తూ విద్యార్థినిల జీవితాలతో ఆట్లాడుకుంటుంటే ఆ విద్యా సంస్థ యాజమాన్యం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాన్ శ్రీను, సోమరాజు, శ్రీను, దుర్గమ్మ, అరవాలమ్మ, చింతా లక్ష్మి, అక్కమ్మ, మైలమ్మ తదితరులు నాయకత్వం వహించారు. అదేవిదంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్ ఆధ్వర్యంలో జగ్గంపేట డిగ్రీ కాలేజ్ వద్ద నిరసన తెలిపారు.

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పై అవగాహన




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 31:**స్థానిక శశి ఇంజినీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 అవగాహన, ఇంక్యుబేషన్ స్టార్టప్ మీట్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల నుండి ప్రతినిధులు పాల్గొని శశి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థులను పారిశ్రామిక వేత్తలు తీర్చి దిద్దడానికి ఇలాంటి స్టార్టప్ కంపెనీలు దోహదపడతాయన్నారు. వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాలలో ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందు కొచ్చిన వివిధ సంస్థల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. హ్యాకథాన్ ప్రాముఖ్యత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకార పథకాలను గురించి వివిధ సంస్థల నుండి విచ్చేసిన వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో హైపర్బైట్, గో గ్రీన్ టెక్నాలజీస్, క్యారిషేర్, తేజస్ ఓపెన్ లాజిస్టిక్స్, స్వస్థ ఆర్గానిక్స్, న్యూట్రి రివైవ్, డ్రోన్ ఫ్యూజన్, బ్లూ ప్రింట్ ల్యాబ్స్, అస్వీల్ గ్యాలక్సి, కామ్యస్ బ్యూటీ అండ్ వెల్నెస్, అప్రొధ, రికనెక్ట్ స్కిల్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శశి ఇంక్యుబేషన్ సెల్ హెడ్ యం. పవన్ కుమార్ రాజు, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి జిల్లా అధ్యక్షుడిగా రాచర్ల రమేష్ నియామకం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 31:** ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా రాచర్ల రమేష్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు బుల్లా రాజారావు నియామక పత్రాన్ని అందించారు. ఎస్సీ ఎస్టీ లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

ఈ సందర్భంగా రాచర్ల రమేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత అప్పచెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షులు బొల్లా రాజారావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు . ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.

## ముచ్చెర్ల శ్రీరామ్ కు పరామర్శ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 31:**పాలకొల్లు కాపు ఉద్యమ నాయకులు ముచ్చెర్ల శ్రీరామ్ ను పలువురు పరామర్శిం చారు. ఆయన తల్లి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకొని పలువురు పరామర్శించారు. ఇందులో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, నరిశే సోమేశ్వరావు, జిల్లా కాపునాడు అధ్యక్షులు చినమిల్లి రాయుడు, గణేశుల రాంబాబు ఉన్నారు.

# పెంన్షన్లు పంపిణీ కార్యమం విజయవంతం



**వి.ఆర్.పురం పెన్. పవర్.ఆగస్టు.31:**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి,నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి,పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,ఆదేశాల మేరకు.రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ సభ్యురాలు ఎం.ఎల్.ఎ.మిరియాల శిరీష దేవి,సూచన మేరకు మండలంలోని వి.ఆర్.పురం, అన్నవరం,రేఖపల్లి,వడ్డిగూడెం,తదితర గ్రామాలలో శనివారం సచివాలయం సిబ్బంది.ద్వారా ఉదయంఆరు గంటలనుండి వితంతువులకు,పెంన్షన్లు, పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. 31వ.తేదీన పెంన్షన్లు ఇచ్చి నందుకు ప్రభుత్వ అధికారులకు సచివాలయం సిబ్బంది.కు కృజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు సచివాలయం సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

## చింతూరు, మారేడుమిల్లి ఘాట్ రోడ్డు మూసివేత

**పర్యాటక ప్రాంతాలు మూసివేత**



**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 31** :చింతూరు, మారేడుమిల్లి ఘాట్ రహదారిని మూసి వేస్తున్నట్లు మోతుగూడెం ఎస్సై గోపాలరావు తెలిపారు. మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో పాటు మరో మూడు రోజులు పాటు తుపాన్ ఉన్న నేపథ్యంలో ఘాట్ రహదారిలోని కొండ చరియలు విరిగి పడే అవకాశం ఉన్నందును ప్రస్తుతం ఘాట్ రహదారి మూసి వేయడం జరుగుతుందన్నారు.
ఏ ఒక్క వాహనం ఘాట్ రహదారిలో అనుమతించబడవు అని పేర్కొన్నారు ప్రయాణికులు ఈ విషయాన్నీ దృష్టిలో పెట్టుకొని రాజమండ్రి వైపు వెళ్లే ప్రయాణికులు చింతూరు వైపు వచ్చే ప్రయాణికులు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఘాట్ రహదారిలో మళ్ళీ ప్రయాణాలు పునరుద్దించే విషయం తెలియజేస్తామన్నారు.
పర్యాటక ప్రాంతాలు మూసివేత
మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల పర్యాటక ప్రాంతాలను మూసి వేస్తున్నట్లు మోతుగూడెం ఎస్సై గోపాలరావు తెలిపారు
ఏజెన్సీలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆయా పర్యాటక ప్రాంతాల్లో వరద నీరు ఎక్కువగా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నమన్నారు.
మోతుగూడెం పరిధిలోని పొల్లూరు జలపాతం, సోకిలేరు వ్యూ పాయింట్, పుష్ప బ్రిడ్జ్ స్పాట్తో పాటు అన్ని పర్యాటక ప్రాంతాలను మూసి వేయడం జరిగిందన్నారు.
అదే విధంగా వాగులు, వంకలు, జలపాతాలు సందర్శించాటానికి పర్యాటకులు ఎవరు రావద్దని వచ్చి ఇబ్బందులు గురికావద్దని మోతుగూడెం ఎస్సై గోపాలరావు తెలిపారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



**పెనుమంట్ర, పెన్ పవర్, ఆగస్టు 31**:ఆచంట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై శనివారం సామాజిక తనిఖీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీపీ సూర్య కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా సజావుగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగరాజు, ఎంపీడీవో, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకితభావంతో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి: తహసిల్దార్ సయ్యద్

**వీఆర్వో వెంకన్న పదవీ విరమణ కార్యక్రమం**



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -31**:అంకితభావంతో చేసిన సేవలే మంచి గుర్తింపునిస్తాయని పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. పోడూరు తహసిల్దార్ కార్యాలయంలో శనివారం వీఆర్వో గుబ్బల వెంకన్న పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మౌలానా ఫాజిల్, టిడిపి సీనియర్ నాయకులు రుద్రరాజు రమేష్ రాజు, విశ్రాంత తహసిల్దార్ ఆర్వి కృష్ణారావు, డిటి డీ రాజేష్, ఆర్ ఐ కందుల రాంబాబు, తోటి వీఆర్వోలు తదితరులు మాట్లాడుతూ వీఆర్వో వెంకన్న పదవీకాలం అంకితభావంతో పని చేశారన్నారు. చురుకు చాకచక్యం, ధైర్యంతో పనిచేసిన ఆయన సేవలు మిగిలిన వీఆర్వోలకు ఆదర్శం అని కొనియాడారు. తొలుత ఉద్యోగ బాధ్యత వీఆర్ఏగా పి.పోలవరంలో 13 ఏళ్ల పాటు వీఆర్వోగా పోడూరులో 8 ఏళ్లు యలమంచిలి మండలంలో ఆరేళ్లు, పోడూరు మండలం కవిటం, కొమ్ముచిక్కాలలో విఆర్వో గా రెండేళ్లు మొత్తం 29 ఏళ్ల పదవీకాలం బాధ్యతాయుతంగా సేవలందించారన్నారు. గుబ్బల వెంకన్న దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అల్లుడు కట్ట నాగ శ్రీను, కుమార్తె శాంతి వీరి వీరికి జస్వంత్ శ్రీ సాయి మోక్షిత ఇద్దరు పిల్లలు, కుమారుడు గుబ్బల ప్రసాదు, కోడలు సాయి లక్ష్మి, వీరి కుమార్తె మోహన్ వల్లి, కుటుంబ సభ్యులను రెవెన్యూ అధికారులు సిబ్బంది ఘనంగా సాలువ పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వెంకన్న దంపతులు శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా సుఖశాంతులతో వర్ధిల్లాలని రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది ఆశీర్వదించారు.

## పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అందించటమే ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యఉద్దేశం: యర్రంశెట్టి పద్మారావు



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -31**:పేదల అభివృద్ధికి నిరంతరం సంక్షేమ పథకాలు అమలు చేయడమే ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని టిడిపి పాలకొల్లు నియోజకవర్గం కన్వీనర్, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి పద్మారావు అన్నారు. వేడంగిలో శనివారం ఆయన ఇంటింటికి వెళ్లి పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మాట ప్రకారం పింఛన్ పెంచిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి దఫ్ఫలుగా పెంచినట్లు కాకుండా ఒక్కసారిగా పెంచి పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం పేదలపక్షంగా దివ్యాంగులు, వితంతువులు, వివిధ రోగాల బారిన బాధితులకు అండగా నిలుస్తుంది అన్నారు. మున్ముందు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో సర్పంచి శారద పద్మ, బిజెపి జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అమలు పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులు



**గంగవరం/పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 31:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సక్రమ అమలకు, పర్యవేక్షణకు జిల్లాలోని 22 మండలాలకు మండల ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పాడేరు డివిజన్లో ముంచంగిపుట్టు మండలానికి గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ కొండలరావును, పెదబయలు మండలానికి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి.వేణుగోపాలరావును, దుంబ్రిగూడ మండలానికి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. డి.ఎస్ నందు,అరకు వ్యాలీ మండలానికి జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ రావును,హుకుంపేట మండలానికి జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావును, అనంతగిరి మండలానికి ప్రత్యేక ఉపకారక్టర్ వివిఎస్ శర్మని, పాడేరు మండలానికి డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. మురళిని,జి.మాడుగుల మండలానికి డ్వామా పిడి ఎం. శివయ్యను,చింతపల్లి మండలానికి గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ పి.లీలా కృష్ణను, జీకే వీధి మండలానికి ఆర్ అండ్ బి ఇఇ పి. బాలసుందర్ బాబు, కొయ్యూరు మండలానికి హౌసింగ్ పిడి బి.శ్రీనివాసును, మండల ప్రత్యేక అధికారులు గా నియమించారు.
రంపచోడవరం డివిజన్లో రంపచోడవరం మండలానికి పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకు అహ్మద్ షరీఫ్ షేక్, దేవీపట్నం మండలానికి గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డేవిడ్ రాజు, వైరామవరం మండలానికి ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ కె చిట్టిబాబు, రాజవొమ్మంగి మండలానికి ప్రత్యేక ఉప కలెక్టర్ ఇ.జాన్ బాబు, అడ్డతీగల మండలానికి గిరిజన సంక్షేమ డిఇఇ నాగరాజు,మారేడుమిల్లి మండలానికి డిఇఇ చైతన్య, గంగవరం మండలానికి డివిజనల్ పంచాయతీ అధికారి జి ఎల్ ఎన్ వి రాఘవేంద్ర మండల ప్రత్యేక అధికారులుగా నియమించారు.
చింతూరు డివిజన్లో వి ఆర్ పురం మండలానికి పంచాయతీరాజ్ ఏఈ పి రామకృష్ణారెడ్డి, చింతూరు మండలానికి ప్రత్యేక కలెక్టర్ పి అంబేద్కర్, కూనవరం మండలానికి ప్రత్యేక ఉప కలెక్టర్ జి.లక్ష్మీపతి, ఎటపాక మండలానికి గిరిజన సంక్షేమ ఇ ఇ జి. మురళి ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డారు.
వీరందరూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు నిర్దేశిత లబ్ధిదారులకు చేరుతున్నది లేనిది పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# చేసిన సేవలు మంచి గుర్తింపును తెస్తాయి





- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 31:** ప్రజలకు మంచి సేవలు అందించిన ఏ ఉద్యోగి కైనా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని అదేవిధంగా 30 సంవత్సరాల పాటు ప్రజలకు మంచి చేసిన ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాసరావుకు కూడా మంచి గుర్తింపు ఉంటుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం అన్నారు. శనివారం రాత్రి స్థానిక ఐటీడీఏ సమావేశపు ఏపీవో జనరల్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు పదవి విరమణ కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు సేవ చేయడంలో శ్రీనివాస రావు ఎంతగానో కృషి చేయడం జరిగిందని అదేవిధంగా ప్రజలకు మంచి సేవ చేసిన ప్రతి ఉద్యోగికి ప్రజల్లోన, సంబంధిత కార్యాలయాల అధికారులలో, సిబ్బందిలో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఏజెన్సీలోని పనిచేయుచున్న అధికారులు సిబ్బంది గిరిజనులకు మంచి సేవలందించిన ఎడల శిరస్థాయిగా ఏ ఉద్యోగి కైనా మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. పదవి విరమణ చేయుచున్న రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 1994 సంవత్సరంలో డిపిఓగా గిరిజన సంక్షేమ శాఖలో జాయిన్ అవ్వడం జరిగిందని అదేవిధంగా సుమారు 30 సంవత్సరాలు పాటు కె ఆర్ పురం, భద్రాచలం, రంపచోడవరం ఐటీడీఏలలో పనిచేయడం జరిగిందని ఆయన తెలిపారు. నేను ఎక్కడ పని చేసినా ప్రజల కోసం పనిచేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాకు ప్రతి ఐటీడీఏలో అధికారులు సిబ్బంది నన్ను ఎంతగానో ఆదరించారని ఈ ఆదరణ నేను ఎన్నటికీ మర్చిపోనని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, ఐటీడీఏ పరిపాలన డిఎన్వి రమణ కార్యాలయ సిబ్బంది అధికారులు గజమాలతో సాలువ కప్పి సిహెచ్ శ్రీనివాసరావు దంపతులను సన్మానించారు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పదవి విరమణ చేయుచున్న సిహెచ్ శ్రీనివాసరావు దంపతులకు సాల్వాలతో పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్ఓ చిట్టిబాబు, ఏ పిడీ ఉపాధి హామీ పథకం జి. శ్రీనివాసరావు, పిఎ ఓ ఎల్ రాంబాబు, ఏటీఎం అండి జి. శిరీష,గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. డేవిడ్ రాజ్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయి సతీష్, గిరిజన సంక్షేమ శాఖ సూపరిండెంట్ బి. కిషోర్, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, డి. ప్రభాకర్ రావు, చక్రధర్ బాబు, ఎం పి హెచ్ ఓ పీటర్, యస్ ఓ టి. ఐటీడీఏ పరిపాలన అధికారి డిఎన్వి రమణ , ప్రధానోపాధ్యాయులు బి ఎస్ కుమార్, కె ఆర్ పి కుమార్, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిసి.కాలనీ బాధితులకు న్యాయం చేయండి.



**వి. ఆర్. పురం పెన్, పవర్.ఆగస్టు.31**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణంపై పెట్టిన శ్రద్ధ బాధితులకు న్యాయం చేయడంపై కూడా పెట్టాలని,మండలంలోని బీసీ కాలనీ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం గ్రామసభ నిర్వహించి,వారి జరుగుతున్న అన్యాయం పై సమీక్ష సమావేశం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి వరదలు వచ్చే సమయంలోనే పోలవరం నిర్వాసితులు గుర్తొస్తున్నారని,మూడు నెలల పాటు వరదలతో నరకయాతన,అనుభవించామని,వాపోయారు. వరద తగ్గిపోతే నిర్వాసితులను పట్టించుకోనే నాదుడు లేడుఅంటూ ఆరోపిస్తున్నారు.బీసీ కాలనీలో గత ప్రభుత్వం హయాంలో సర్వేలు జరిగాయని,ఆ సర్వేల్లో తమ గ్రామం ఉన్నప్పటికీ సుమారు నూట ఎనభై కుటుంబాలు సర్వేలో లేవని,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయమైన పద్ధతిలో విచారణ జరిపి గత వరదల సమయంలో నీట మునిగిన గ్రామాలు ముంపు జాబితాలోకి తీసుకొని సర్వే చేయాలని ప్రస్తుతం గ్రామంలో 180 కుటుంబాలు జాబితాలో లేకపోవడంపై నిరసన తెలియజేశారు.ఇప్పటికీ వడ్డిగూడెం పంచాయతీలో బీసీ.కాలనీ గ్రామం ఉన్నా తమ గృహాలు మాత్రం రేఖపల్లి పంచాయతీ పరిధిలోకి వస్తుందని,గతంలో అధికారులు హడావుడి చేసి తూతూ మంత్రంగా సర్వేలు చేసి వెళ్లిపోయారని,ఇప్పటికీ బీసీ కాలనీ జాబితాలో లేదని, 2022 వరదలు వచ్చినప్పుడు సుమారు వారానికి పైగా గృహాలు వదిలి పునరావాస కేంద్రాలకు వెళ్లామని,గుర్తు చేశారు.తప్పుడు సర్వేలు చేసి తమకు అన్యాయం చేస్తున్నారని,అధికారులపై మండిపడ్డారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గృహాలు,ఆర్.అండ్.ఆర్.సర్వేలు చేసి బిసికాలనీ గ్రామస్థులకు,న్యాయం చేయాలని కోరుతున్నారు.

# జిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు

- 3 పేజీ తరువాయి

పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి వీలుగా 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలనికలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి, సన్నద్ధతలో భాగంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆయా కార్యాలయంలలో కంట్రోల్ రూమ్లను తెరిచి, నష్టపరిహారం గురించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని సూచించారు.జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, తుఫాను నష్టాల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచనల ప్రకారం, రాబోయే 24 గంటల్లో ఉత్తర మరియు ఆనుకుని ఉన్న మధ్య బంగాళాఖాతంలో తాజా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, ఇది రాబోయే 4 రోజులలో పశ్చిమ-వాయువ్య దిశగా దక్షిణ ఒడిశా %ఉ% ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలకు దగ్గరగా వెళ్లే అవకాశం ఉందని, దీని ప్రభావంతో ఆగస్ట్ 29 నుండి సెప్టెంబర్ రెండు వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు.

# పిల్లి సూర్యప్రకాష్ వాస్తవాలు మాట్లాడాలి



**కాజులూరు,పెన్ పవర్,ఆగస్టు31**:వెల్లసావరంలో ఇసుక చోరీ ఘటనలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్పై తప్పుడు ఆరోపణలు చేసేముందు రామచంద్రపురం నియోజకవర్గం ఇన్ చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ నిజనిజాలు తెలుసుకుని మాట్లాడాలని ఆర్యవటం కూటమి నాయకులు హితవు పలికారు. ఈమేరకు శనివారం ఆర్యవటం గ్రామంలో కూటమి నాయకులు మీడియాతో మాట్లాడుతూ మంత్రి సుభాష్పై తప్పుడు ఆరోపణలు చేసి సూర్యప్రకాశ్ తన ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని కూటమి నాయకులు చందాల బాబి తెలిపారు. పిల్లి ఆరోపణలు మేము పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. మంత్రిపై ఆరోపణలు చేస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఇప్పటికే నియోజకవర్గంలో వైసీపీ పట్టుకోల్పిందని గుర్తుచేశారు. వైసీపీ నాయకులు ఇసుక దొంగతనానికి పాల్పడితే టీడీపీ నేతలపై బురద జల్లడం ఎంతవరకు సమంజసమని వ్యాఖ్యానించారు. మీరు నిజంగా అవినీతిపై పోరాడే ఆలోచన ఉంటే మేము బహిరంగ చర్చకు సిద్ధమే అంటూ పిల్లికి కూటమి నేతలు సవాల్ విసిరారు. సవాల్ స్వీకరిస్తే ఆర్యవటం జగనన్న కోలనీలో చర్చకు మేము రెఢీ అన్నారు. అలాగే రామ చంద్ర పురం పార్టీ కార్యాలయంలో మంత్రిపై పిల్లి సూర్యప్రకాశ్ చేసిన ఆరోపణలను దళిత నేతలు ఖండించారు. మాత స్వామి మాట్లాడుతూ మంత్రి సుభాష్పై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని సూర్యప్రకాశ్కు సూచించారు. కార్యక్రమంలో మాత స్వామి,పోతురాజు భీమారావు,ఖండవల్లి శ్రీనివాస్రావు,రాజు ,కాటే సుబ్రహ్మణ్యం,పలివెల రాజు తదితరలు పాల్గొన్నారు.